WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 358 బుధవారం 13-5-2026 | పేజీలు : 4 | వెల : 5-00

# 'నోటి మాట'తోనే నిబంధనలు మార్చేస్తున్న అధికారి

- నిబంధనలు పుస్తకాల్లో ఉంటాయి, అక్రమాలు మాత్రం అధికారుల నోటి మాటతో హైవే పక్కన లేఔట్లుగా మారుతుంటాయి
- నల్లగుళ్ళ వారి కుంటలో మాయాజాలం, ఇరిగేషన్ ఏఈ వింత సమాధానం పై సర్వత్ర విమర్శలు
- ప్రభుత్వ జీవోల వ్యవసాయ భూముల ముసుగులో కమర్షియల్ వెంచర్లు
- రైతు పేరుతో రియల్ ఎస్టేట్ దందా, రైతును నిలువునా ముంచుతున్న అధికారుల దాగుడుమూతలు
- గడువు ముగిసినా ఆగని తవ్వకాలు, చెరువులో యమదూతల్లా 3 జెసిబీలు కానీ అనుమతి మాత్రం ఒక జెసిబికే
- రెవెన్యూ,పోలీసు అధికారులదే బాధ్యత తప్ప తమదేమీ తప్పులేదటున్న ఇరిగేషన్ అధికారి
- డిఈ ఉత్తర్వులే దీనికి కారణం, ఏఈగా నాదేమీ లేదు
- గడువు ముగిసినా నా మాటే శాసనం, చెరువుల్లోని మట్టిని కొల్లగొట్టడం సక్రమమే అంటున్న దమ్మపేట ఏఈఈ అధికారి




నవతరం ప్రతినిధి: ఖమ్మం
భద్రాద్రి/కొత్తగూ డెం

జిల్లా ప్రభుత్వం ఒక మంచి లక్ష్యంతో సామాన్య రైతులకు మేలు చేకూర్చాలని పథకాలు ప్రవేశ పెడుతుంటే, కొందరు స్వార్థపరులైన అధికారులు ఆ లక్ష్యాన్ని నట్టేట ముంచు తున్నారు. ప్రజాసేవ చేయాల్సిన కుర్చీలో కూర్చుని, నిబంధనలను తుంగలో తొక్కుతూ, ప్రభుత్వ నడ్డి విరుస్తున్న ఇలాంటి దుర్మార్గులైన అధికారుల వల్లనే వ్యవస్థ భ్రష్టుపడుతోంది. అక్రమార్కులకు కొమ్ముకాస్తూ, అభివృద్ధి ముసుగులో అరాచకాలకు పాల్పడుతున్న ఎలాంటి దౌర్భాగ్యులు ఉన్నంతకాలం ప్రభుత్వ ఆశయం నెరవేరదనీ మందలపల్లి ఉదాంతం సాక్షిగా నిలుస్తోంది. అనుమతి పత్రం ప్రకారం మే 10, 2026 తో గడువు ముగిసింది. నేడు మే 12 అయినప్పటికీ తోలకాలు జరపడం అంటే అది అక్రమ తవ్వకం కిందకు వస్తుంది. ప్రభుత్వ జీవోల ప్రకారం ఏ అధికారికా మౌఖికంగా నోటి మాటతో గడువు పొడిగించే అధికారం లేదు. ఏదైనా పొడగింపు అంటే అది తప్పనిసరిగా రాతపూర్వక ఉత్తర్వుల రూపంలో ఉండాలి. ఇక యంత్రాల విషయానికొస్తే జెసిబి నెంబరు టీఎస్ 28 క్యు 6320 కి మాత్రమే ఇవ్వబడింది. మూడు జెసిబిలను వాడటం అనేది అనుమతి పత్రంలోని నిబంధన 2 ను నేరుగా ఉల్లంఘించడమే. ప్రభుత్వం చెరువు మట్టిని కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉచితంగా ఇస్తుంది. కానీ ఇక్కడ నేషనల్ హైవే పక్కన లేఔట్ కోసం వాడడం అనేది ప్రభుత్వ జీవో యొక్క అసలు ఉద్దేశాన్ని చంపేయడమే.ఇరిగేషన్ ఏఈ గారి నోటి మాటే శాసనంగా కనిపిస్తోంది దమ్మపేట మండలం,

మిగతా 3లో

# ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి



- బ్రిటిష్ హయాంలో నరక కూపాలుగా జైళ్లు
- తానూ ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లి వచ్చా
- చంచల్‌గూడాలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభంలో గవర్నర్

హైదరాబాద్, నవతరం

స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మ్యూజియంలో

- మిగతా 2లో

# జగన్‌వి నీతి మాలిన రాజకీయాలు

- అభివృద్ధి అంటే గిట్టని వైసిపి నేత
- అమరావతిని చూసి ఓర్వలేక మావిగన్ జపం
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

- సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు
- ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే
- అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ
- లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి
- కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్,నవతరం

ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షిం చొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు ఓకేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశిం చారు. అధికారులు క్షేత్రస్థాయికి

మిగతా 2లో



# బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

- పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి
- డిజిటల్ బాటలో బీఆర్ఎస్.. పూర్తిస్థాయి కసరత్తు
- 71 వేల మందితో సభ్యత్వ నమోదు
- సభ్యత్వ నమోదు కోసం జిల్లాలవారీగా ఇన్‌చార్జ్‌లు
- ప్రతి నియోజకవర్గానికీ రాష్ట్ర కమిటీ సమన్వయకర్త
- ప్రధాన కార్యదర్శుల పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ
- గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్
- రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై నాయకులకు దిశానిర్దేశం
- ఎర్రవల్లిలో 6 గంటలపాటు సాగిన కీలక సమావేశం

మిగతా 2లో

# తమిళనాట బ్యానర్లు ఫ్లెక్సీలు బ్యాన్

2లో

- ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి వేడుకలు జరపకూడద
- ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు
- అభిమానులకు సిఎం విజయ్ ఆదేశం



# నీట్ పేపర్ లీకేజీకి కేంద్రానిదే బాధ్యత




పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ చేపట్టాలి

ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్

నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం

2లో




2లో

# పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

- చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది
- మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవ జపాన్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న పిసిసి చీఫ్

# నీట్ పరీక్ష రద్దు

## వారం పది రోజుల్లో మళ్లీ కొత్తగా పరీక్ష..



పరీక్ష కొత్త తేదీలను, కొత్త అడ్మిట్‌కార్డుల జారీ వివరాలను తమ అధికారిక చానళ్ల ద్వారా వెల్లడిస్తామని.. తాము జారీ చేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని, ఇతరత్రా ఊహాగానాలు నమ్మవద్దని సూచించింది. 'కొత్తగా పరీక్షకు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదు. అదనపు పరీక్ష ఫీజు కట్టాల్సిన పని లేదు. ఇప్పటికే ఫీజు చెల్లించిన వారికి రిఫండ్ చేస్తాం. కొత్తగా నిర్వహించే పరీక్షను మా అంతర్గత వనరులతోనే నిర్వహిస్తాం' అని స్పష్టం చేసింది. ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్‌సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన పరీక్షలో నాలుగు సెట్‌ల ప్రశ్నాపత్రాలున్నాయని, వాటిలో మొత్తానికి మొత్తంగా ఏదీ లీకేజీ కాలేదని చెప్పారు. అయితే, బయట పంపిణీ అయిన ఓ కాపీలోని కొన్ని ప్రశ్నలు మాత్రం ప్రశ్నాపత్రాల్లో వచ్చాయని తెలిపారు. 'ఒక్క ప్రశ్న విషయంలో అలా జరిగినా కూడా అది మేం నిర్దేశించుకున్న ప్రమాణాలకు విఘాతం కలిగినట్లే. అందుకే మళ్లీ పరీక్ష జరపాలని నిర్ణయించాం' అని వివరించారు. ప్రస్తుత పరిణామంతో దేశంలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, యావత్ వ్యవస్థ ప్రభావితమవుతోంద న్నారు. తప్పు జరిగిందని, దానికి తాము బాధ్యత వహిస్తున్నామని చెప్పారు. మళ్లీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహిస్తామన్నారు. విద్యార్థులను తప్పుదోవ పట్టించేవారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అభిషేక్‌సింగ్ తెలిపారు.

### సీబీఐ దర్యాప్తు ప్రారంభం

నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం సీబీఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి వివిధ రాష్ట్రాలకు పలు బృందాలను పంపించింది. ఇప్పటి వరకూ ఈ అంశంపై దర్యాప్తు జరిపిన రాజస్థాన్ పోలీసుల నుంచి వివరాలు సేకరించనుంది. అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ నెల 3వ తేదీన నీట్ (యూజీ)-2026 పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు 23 లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకోగా.. 96.92 శాతం మంది హాజరయ్యారు. పరీక్ష రద్దు నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సిన దుస్థితి నెలకొంది. పేపర్ లీకేజీపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఎస్ఎ?ఫఐ, ఎన్ఎ?సయూఐ తదితర విద్యార్థి సంఘాలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. పరీక్షల నిర్వహణలో ఎన్‌టీఏ సామర్థ్యంపై విద్యార్థులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్‌టీఏ బదులు నీట్‌ను ఎయిమ్స్-ఢిల్లీ నిర్వహించాలన్న డిమాండ్ వ్యక్తమైంది.

## జగన్‌వి నీతి మాలిన రాజకీయాలు



మచిలీపట్నం,మే12 మూడు రాజధానుల వ్యవహారం ముగిసి నా ..ఇప్పుడు మావిగన్ పేరుతో జగన్ విన్యాసాలు చేస్తున్నారని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక జగన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. మంగళవారం మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి లాంటి దుర్మార్గుడి చూపు రాష్ట్రంపై పడకూడదని నాడు ఆయన తండ్రే తరిమేశారని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చివేతతో జగన్ రెడ్డి రాష్ట్రంపై తన దుర్మార్గాలకు శ్రీకారం చుట్టారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల పేరుతో అధికారంలో ఉన్న ఐదేళ్లు అరాచకం సృష్టించారని మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహించారు. భూములిచ్చిన రైతన్నలను పోలీసుల లాఠీలతో కొట్టించి, బూటు కాళ్లతో తన్నించారని విమర్శించారు. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసినోళ్లు కూడా నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని క్విడ్ ప్రో కో ద్వారా ప్రజల ఆస్తులను దోచారని మండిపడ్డారు. ఐదేళ్లు అడ్డగోలుగా దోచుకుని అమరావతి నిర్మాణంపై నిందలేయడం సిగ్గుచేటని అన్నారు. మావిగన్ అంటూ ఇప్పుడు మాట్లాడే వైసీపీ నేతలు.. గత ఐదేళ్లు ఏం చేశారు..? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డికి భజన చేయడం తప్ప వైసీపీ నేతలు సొంత బుర్రలు వాడటం మానేశారని సెటైర్లు గుప్పించారు.ద

## అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ



అతుల్ బోరా, చరణ్ బోరో, అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బసిస్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోదీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

## పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

హైదరాబాద్,మే12 తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు. 'నారీ శక్తి' అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బాలిక కుటుంబ సభ్యులను భగీరథ్ బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తివంతుడైనా సరే, బాధితురాలికి తాము అండగా నిలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం



వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామిలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలని ఆదేశాలు జారీ చేశారు.

## నీట్ పేపర్ లీకేజీకి కేంద్రానిదే బాధ్యత

హైదరాబాద్,మే12 దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు. నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్ట్ ఏజెన్సీ, సెంట్రల్ ఎడ్యుకేషన్ మినిస్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం ఉందన్నారు. నీట్ పరీక్ష రద్దుపై బీజేపీ ప్రభుత్వం చర్చ చేపట్టాలన్నారు. దేశంలో అనేక విషయాలపై చర్చ చేసే బీజేపీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై సమాధానం చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. బీజేపీకి పాలనపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాన్యుడి అవసరం బీజేపీకి వద్దా అని నిలదీశారు. నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్‌లు ఇప్పించి నీట్ పరీక్ష రాయించారని తెలిపారు. రాజస్థాన్‌లో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్రం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంపీ చామల కిరణ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## తమిళనాట బ్యానర్లు ఫ్లెక్సీలు బ్యాన్

చెన్నై,మే12 తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) శ్రేణులకు ఆ పార్టీ అధిష్టానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పార్టీని స్థాపించామని తెలిపిన టీవీకే, ప్రజలు ఇబ్బంది పడే పనులకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి ఎన్. ఆనంద్ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. నాయకుల పుట్టినరోజులు లేదా కుటుంబ వేడుకల సందర్భాల్లో వీధులు, బహిరంగ ప్రదేశాలు, జనసమూహం ఉన్న చోట లేదా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఎలాంటి బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని పార్టీ కార్యకర్తలను ఆదేశించింది. అంతేగాకుండా.. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి వేడుకలు జరపకూడదని, ఒకవేళ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజయ్ నిర్ణయించినట్లు పార్టీ ప్రకటించింది. ప్రజలు మనపై ఎంతో నమ్మకం ఉంచారని, ఆ నమ్మకాన్ని కాపాడుకుంటూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని కార్యకర్తలకు సూచించింది. తమిళనాడు అభివృద్ధి కోసం పయనిస్తున్న తరుణంలో, ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని ఈ ప్రకటన ద్వారా టీవీకే గట్టి హెచ్చరిక జారీ చేసింది.

## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి




ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతం త్రానికి ముందు జైళ్లలో ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని, శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు.మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జె÷న్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా తాను పని చేశానని తెలంగాణ గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జైళ్లలో తాను పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఈ సంస్కరణలతో ఖైదీలు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలతో.. మళ్లీ ఆనాటి జ్ఞాపకాలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు. ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని.. పరిస్థితులు వారిని ఆ సమయంలో నిందితులుగా మార్చాయని వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకురావడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు.. సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభించారు.

## బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ



గజ్వేల్,మే12 బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఆరు గంటలుగా కొనసాగింది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు పక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా సుదీర్ఘ చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం.

# బండి కుమారుడిని తప్పించే యత్నం

## సిట్ విచారణ పేరుతో కాలయాపన- మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

నిజామాబాద్,మే12 :కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి కుమారుడు పరారీలో ఉన్నాడని అనడం హాస్యాస్పదమని అన్నారు. సిట్ విచారణ పేరిట నిందితుడిని సీఎం రేవంత్ రెడ్డి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఒక మైనర్ బాలికకు డ్రగ్స్ ఇచ్చి, మద్యం తాగించి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు వస్తున్నా.. పోలీసులు మూడు నెలలుగా ఫిర్యాదు తీసుకోకుండా తాత్సారం చేయడం వెనుక రాజకీయ ఒత్తిడి ఉందని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మీడియాలో వార్తలు వచ్చిన వెంటనే గత్యంతరం లేక పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. పోక్సో కేసులో బాధితురాలికి రక్షణ కల్పించాల్సింది పోయి.. ఆమెపైనే హనీట్రాప్ కేసు పెట్టడం దారుణమని మండిపడ్డారు. మైనర్ బాలిక హనీట్రాప్ చేస్తుందా అని ప్రశ్నించారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒక్కటేనని




అర్థమవుతుందని అన్నారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒకటేనని అర్థమవుతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌ది ఫెవికాల్ బంధమని విమర్శించారు. వీళ్లిద్దరూ కలిసి వ్యాపారాలు చేస్తున్నారని, కుంభకోణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అందుకే కేంద్రమంత్రి కొడుకుపై ఇంత పెద్ద నేరం మోపబడినా ప్రభుత్వం మిన్నకుండిపోయిందని అన్నారు. ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా దీనిపై స్పందించకపోవడం వెనుక మర్మమేంటని ప్రశ్నించారు. పొద్దున లేస్తే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మీద విషం చిమ్మే బండి



సంజయ్.. తన కొడుకు చేసిన నేరంపై ఏం సమాధానం చెబుతారని వేముల నిలదీశారు. తన కొడుకుపై వచ్చిన పోక్సో కేసుపై నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని.. ఈ కేసులో రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని.. బాధితురాలికి, ఆమె కుటుంబానికి తక్షణమే పూర్తిస్థాయి రక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు.రాష్ట్ర పోలీసులు ఇప్పటికైనా ఒత్తిళ్లకు లొంగకుండా చట్టాన్ని గౌరవించాలని, బాధిత మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామని స్పష్టం చేశారు.

# ‘నోటి మాట’తోనే నిబంధనలు మార్చేస్తున్న అధికారి



// 2 //

7. Damaging / Decreasing of the capacity of the tank duly raising of lands in submergence area is not allowed, the department has no hesitation to book the criminal case against the concerned.
8. The Soil shall be lifted in the presence of concerned AEE only and they need to take care that the soil is not excavated below sill level of tank and should be excavated only up to FTL the tank so that live storage of tank increases.
9. If any incidents / accidents happened during lifting & transportation of soil, the applicant is held responsible.


It is also requested to adhere the above conditions scrupulously for lifting of the soil and report compliance.

Yours faithfully,
SD/- (L.KRISHNA)
Deputy Executive Engineer,
Irrigation Sub Division No.4,
Mandalapally.

1. Copy submitted to the Executive Engineer, Irrigation Division No.2, Aswaraopeta HQ @ Mandalapally, to kindly address the District Collector & Magistrate, Bhadradri Kothagudem and the Superintending Engineer, Irrigation Circle, Kothagudem for favour of information and taking further necessary action.
2. Copy forwarded to the Sri K.N.B.Krishna, Assistant Executive Engineer, of this sub division for information and taking further necessary action.
3. Copy submitted to the Station House Officer, Aswaraopeta for favour of information and taking further necessary action.
4. Copy Submitted to the Tahsildar, Aswaraopeta for favour of information and taking further necessary action.
5. Copy Submitted to the Panchayat Secretary, Mandalapally (V) for information and taking further necessary action.

A.Satyanarayana

Deputy Executive Engineer,
Irrigation Sub Division No.4,
Mandalapally



GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT

From
Sri L.Krishna, M.Tech.,
Deputy Executive Engineer,
Irrigation Sub Division No.4,
Mandalapally.

To
Sri A.Narasimha Rao,
H.No.4-44, Mandalapally (V),
Dammapeta (M),
Bhadradri Kothagudem Dist.,
Mobil.No.9666418753

Lr.No.DEE/ISD No.4/Mdply/BC Soil/2026-27/147/M Date: 05-05-2026.

Sir,

Sub:- ISD No.4 – Mandalapally – **De-siltation and transportation of useful of Soils to farmers field from Nallagullavari Kunta, Mandalapally (V), Dammapeta (M) – Permission Accorded –** Reg.

Ref:- 1. Instruction of Sri N.Uttam Kumar Reddy, Hon'ble Minister for Irrigation & Civil Supply, Telangana, through Video Conference Dated on 02-04-2026.
2. Instruction of the Chief Engineer, Irrigation, Kothagudem, through Video Conference Dated on 03-04-2026.
3. Application of Sri A.Narasimha Rao, Mandalapally (V), Dammapeta (M), Dated: 05-05-2026.

****

With reference to 1st & 2nd cited above, as per the instruction of the higher authorities, the farmer who is coming forward to take silt from the minor irrigation tanks shall be allowed to lift the silt from the tank bed area at their own cost.

Anent to the subject and reference 3rd cited above, Sri. A.Narasimha Rao, R/o Mandalapally (V), Dammapeta (M) has requested to lifting and transportation of useful soil from Nallagullavari Kunta, Mandalapally (V), to improve the nutritional ability of their field for the better yielding.

In this Connection, it is instructed to allow the above applicant for transportation of **1500 Cum (600 Tractors Trips)** of soil from Nalagullavari Kunta, Mandalapally (V), duly following the terms and conditions.

**Terms and Conditions:**

1. The soil is exclusively for the usage in the field Sy.No.615/3, (Ac 1.20 Gts), Sy.No.591/2, (Ac 1.185 Gts), Sy.No.592/2, (Ac 1.18 Gts) and Sy.No.311, (Ac 2.23 Gts) only.
2. The lifting and transportation of soil is allowed through the vehicle Numbers 1) JCB-TS28 Q 6320, 2) Tractor No. TG28 0223, 3) Tractor No. AP07 R 7238, 4) Tractor No. TS28 H 9594, 5) Tractor No. TS28 K 2631, 6) Tractor No. AP37 CU 8543, 7) Tractor No. TG28 D 2748, 8) Tractor No. TS28 L 5361, 9) Tractor No. AP20 TA 4944.
3. The Permission is valid from Dt **06.05.2026 to 10.05.2026** and the prescribed time **(06.00AM to 6.00PM)** only.
4. The Assistant Executive Engineer is requested to ensure that, they should not damage any components of tank while taking the soil.
5. The Assistant Executive Engineer shall ensure that, No Soil should be taken from other patta lands or Forest lands near by the location noticed by the concerned Authority.
6. The quantity is lifted more than the permitted quantity, the department has no hesitation to book the criminal case against the concerned.

// 1 //






“ఏఈ మాయా కళ్ళద్దాలు”
దృశ్యం: నల్లగుళ్ళవారి కుంట చెరువు.
పాత్రలు: ముగ్గురు జెసిబీ రాక్షసులు, వందలాది ట్రాక్టర్ల మంద, ఒక సామాన్య రైతు, మరియు ఇరిగేషన్ అధికారి.
రైతు: “సార్, గడువు ముగిసింది కదా? అయినా మూడు జెసిబీలతో మట్టిని లేఅవుట్‌లకు తోలేస్తున్నారు ఏంటి?”
అధికారి (కళ్ళు మూసుకుని): “అబ్బే.. అక్కడ ఒకటే జెసిబీ ఉంది. నా కళ్ళకు అదే కనిపిస్తోంది.”
రైతు: “మరి గడువు మే 10తో అయిపోయింది కదా సార్?”
అధికారి: “క్యాలెండర్లో తేదీలు ముగిస్తే ఏంటి? నా నోటి మాటలో గడువు ఇంకా మిగిలే ఉంది. సెలవు రోజుల్లో మట్టి నిద్రపోదు కదా.. అందుకే ఇవాళ తోలుకోమన్నా!”
నీతి, నిబంధనలు పుస్తకాల్లో ఉంటాయి.. అక్రమాలు మాత్రం అధికారుల ‘నోటి మాట’తో హైవే పక్కన లేఅవుట్‌లుగా మారుతుంటాయి!
మీరు పంపిన పత్రాల ప్రకారం:
అనుమతి: కేవలం ఒకే ఒక జెసిబీకి టీఎస్28 క్యూ 6320 మాత్రమే ఉంది.
గడువు: మే 10, 2026 తో ముగిసింది.
లక్ష్యం: కేవలం నిర్దేశించిన వ్యవసాయ భూములకే మట్టి వెళ్లాలి.

మందలపల్లి శివారులోని నల్లగుళ్ళవారి కుంట చెరువు వద్ద జరుగుతున్న మట్టి తరలింపు వ్యవహారం ఇప్పుడు జిల్లాలోనే హాట్ టాపిక్‌గా మారింది. ఇక్కడ ప్రభుత్వ నిబంధనలు కావు.. అధికారుల ‘నోటి మాటలే’ శాసనాలుగా మారుతున్నాయి. నిబంధనల ప్రకారం మే 10వ తేదీతోనే మట్టి తరలింపు గడువు ముగిసినప్పటికీ, నేడు మే 12న కూడా యధేచ్ఛగా వందలాది ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ అక్రమాలకు తెరలేపారు.

సంచలన విషయం ఏమిటంటే
ఏఈ గారికి నిబంధనలు పట్టవా?
ఈ అక్రమ తవ్వకాలపై ఇరిగేషన్ ఏఈ (ఏ ఈ ఈ)ని వివరణ కోరగా, ఆయన ఇచ్చిన సమాధానం విని ప్రజలు విస్తుపోతున్నారు. అధికారికంగా మే 10 వరకే అనుమతి ఉన్నా, “నోటి మాటతో మేము పొడిగించాము, సెకండ్ సాటర్డే మరియు ఆదివారం సెలవులు వచ్చాయి కాబట్టి 11, 12 తేదీల్లో తోలుకోవడం సక్రమమే” అని సెలవిచ్చారు. ప్రభుత్వ ఉత్తర్వుల కంటే అధికారుల మౌఖిక ఆదేశాలే పవర్ ఫుల్ అన్నట్లుగా ఆయన వ్యవహార శైలి ఉంది. ఒక గెజిటెడ్ అధికారి హోదాలో ఉండి, లిఖితపూర్వక అనుమతి లేకుండా మట్టి తరలింపును సమర్థించడం వెనుక మర్మమేమిటో అర్థం కావడం లేదు.
కళ్ళెదుటే 3 జెసిబీలు.. అధికారికి మాత్రం ఒకటే కనిపిస్తోందా?
అనుమతి పత్రంలో కేవలం ఒకే ఒక్క జెసిబీకి (టీఎస్28 క్యు 6320) అనుమతి ఇవ్వబడింది. కానీ క్షేత్రస్థాయిలో మూడు జెసిబీలు చెరువును గుల్ల చేస్తున్నాయి. ఈ విషయంపై అధికారిని ప్రశ్నిస్తే, “అక్కడ ఒకటే జెసిబీ ఉంది” అని బుకాయించడం గమనార్హం. సాక్షాత్తూ మూడు యంత్రాలు పని చేస్తున్న ఫోటోలు, వీడియోలు ఉన్నా, ఏఈ పదే పదే అబద్ధాలు చెబుతూ మాఫియాను కాపాడుతుండడం ఆయన




చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోంది.
హైవే పక్కన ‘మట్టి’ కుంభకోణం
రైతుల పొలాల్లో పోయాల్సిన మట్టిని, నిబంధనలకు విరుద్ధంగా మందలపల్లి హెచ్‌పి బంకు ఎదురుగా నేషనల్ హైవేను ఆనుకొని ఉన్న భారీ లేఅవుట్ ప్రదేశానికి తరలిస్తున్నారు. ఇది వ్యవసాయ భూమి కాదని, లేఅవుట్ అని నిరూపిస్తేనే చర్యలు తీసుకుంటానని ఏఈ బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తున్నారు. వాస్తవానికి, నిబంధన నంబర్ 8 ప్రకారం మట్టి ఎక్కడ పడుతుందో పర్యవేక్షించాల్సిన బాధ్యత సదరు అధికారిదే. కానీ ఇక్కడ అధికారి మాఫియాకు కొమ్ముకాస్తూ, నిజాన్ని నిరూపించాల్సిన బాధ్యతను సామాన్యులపై నెట్టేస్తున్నారు.
ఉన్నతాధికారులు స్పందించాలి.
అనుమతి పత్రంలోని నిబంధన 6 ప్రకారం, పరిమితి దాటినా లేదా నిబంధనలు ఉల్లంఘించినా వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. కానీ ఇక్కడ అధికారులే మాఫియాకు కవచంలా మారుతున్నారు. జిల్లా కలెక్టర్ మరియు ఇరిగేషన్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, గడువు ముగిసినా జరుగుతున్న ఈ అక్రమ తవ్వకాలను ఆపివేసి, నిబంధనలను బేఖాతరు చేస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ‘నవతరం’ డిమాండ్ చేస్తోంది.

# తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

### డిప్యూటీ స్పీకర్‌గా రవిశంకర్ ఎన్నిక



చెన్నై,మే12 తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీవీకేకు చెందిన మరో ఎమ్మెల్యే రవిశంకర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు ప్రోటెం స్పీకర్ ఎంవీ కరప్పయ్య తెలిపారు. తొలుత ప్రభాకర్ నామినేషన్‌ను ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ప్రతిపాదించారు. ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా స్పీకర్ ఎన్నిక జరిగింది. అనంతరం ప్రోటెం స్పీకర్‌గా తన పాత్ర ముగిసినట్టు కరుప్పయ్య ప్రకటించారు. ఆ వెంటనే సభాసాంప్రదాయం ప్రకారం స్పీకర్ ప్రభాకర్‌ను ఆయన చైర్ వరకూ సభానేత కేఏ సెంగోట్టియన్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ తోడ్కొని వెళ్లారు. ఆయనకు అభినందనలు తెలిపారు. స్పీకర్‌గా ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన వెంటనే డిప్యూటీ స్పీకర్ ఎన్నికను చేపట్టారు. డిప్యూటీ స్పీకర్ పదవికి తురైయూర్ టీవీకే ఎమ్మెల్యే ఎం.రవిశంకర్ ఒక్కరే నామినేషన్ వేశారని, దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైందని ప్రభాకర్ ప్రకటించారు. రవిశంకర్ నామినేషన్‌ను సెంగోట్టియన్ ప్రతిపాదించారు.

# బీదర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- బైకును ఢీకొని బోల్తాపడ్డ కర్నాటక ఆర్టీసీ బస్సు
- ప్రమాదంలో ముగ్గురు మృతి...ఇద్దరు సంగారెడ్డి వాసులు

సంగారెడ్డి,మే12 కర్ణాటకలోని బీదర్ సమీపంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారిపై వెళ్తున్న బైక్‌ను కర్ణాటక రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు ఢీ కొట్టింది. అనంతరం ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను బీదర్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు సంగారెడ్డి జిల్లా వాసులు ఉన్నారని పోలీసులు వివరించారు. బీదర్ నుంచి ఆర్టీసీ బస్సు హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చెప్పారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం బీదర్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై మృతుల కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు.

# నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

- పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టిఏ నిర్ణయం
- సిబిఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి




న్యూఢిల్లీ,మే12 జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ–2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత మళ్లీ అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఆ ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# వరుస ఫ్లాపులతో ముందు జాగ్రత్త

**రెమ్యూనరేషన్ భారీగా తగ్గించుకున్న రవితేజ**




మాస్ మహారాజా రవితేజ గత కొంతకాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన విజయాన్ని అందుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు వరుస హిట్లతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక మార్కెట్‌ను సృష్టించుకున్న రవితేజ, ఇప్పుడు వరుస పరాజయాలతో కెరీర్‌లో వైఫల్య దశను ఎదుర్కొంటున్నారు. ఇటీవల విడుదలైన సినిమాలు ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోవడంతో, ఆయన తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటివరకు కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌తో ప్రేక్షకులను అలరించిన రవితేజ, ఇప్పుడు మార్కెట్ పరిస్థితులను బట్టి తన నిర్ణయాల్లో మార్పులు చేస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా రెమ్యూనరేషన్ విషయంలో ఆయన తీసుకున్న తాజా నిర్ణయం చిత్రసీమలో హాట్ టాపిక్‌గా మారింది. నిర్మాతలపై అదనపు భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. వరుస డిజాస్టర్ల తర్వాత మార్కెట్‌లో తన స్థాయిని మళ్లీ నిలబెట్టు కోవాలంటే ముందుగా మంచి విజయాన్ని అందుకోవాల్సిన అవసరం ఉందని రవితేజ భావిస్తున్నారట. అందుకే ప్రస్తుతం కథల ఎంపికలో కూడా ఆయన చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి' పై ఇండస్ట్రీలో మంచి ఆసక్తి నెలకొంది.


# కమల్-రజనీ మూవీలో త్రిష






తమిళనాడులో ఎన్నికల సందడి మొదలు... గత కొన్ని రోజులుగా త్రిష పేరు మార్మోగిపోతోంది. ముఖ్యమంత్రిగా తమిళ సూపర్‌స్టార్ విజయ్ ప్రమాణ స్వీకారోత్సవంలోనూ త్రిష ప్రధాన ఆకర్షణగా నిలిచారు. తమిళనాడు రాజకీయాల్లోకి ఆమె కూడా ప్రవేశిస్తారన్న ప్రచారం సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. అయితే ఆమె వరుస సినిమాలతో సందడి చేయబోతోంది. మరోవైపు కొత్త ప్రాజెక్టుల విషయంలోనూ ఆమె పేరు బలంగా వినిపిస్తోంది. రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి చేయనున్న సినిమాలోనూ త్రిష కథానాయికగా నటించనున్నట్టు సమాచారం. నాలుగున్నర దశాబ్దాల తర్వాత రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.

నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆ సినిమాలోనే త్రిష ఓ కథానాయికగా నటించనున్నట్టు తెలుస్తోంది. అదే నిజమైతే ఈ కలయిక మరింత ప్రత్యేకం కానుంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన అనంతరం ఇన్‌స్టాలో ఓ పోస్ట్‌ని పంచుకున్నారు త్రిష. ప్రేమ ఎప్పుడూ గట్టిగానే వినిపిస్తుంది... అనే వ్యాఖ్యని జోడిస్తూ, తన ముస్తాబు వెనకున్న తన బృందానికి కృతజ్ఞతలు చెప్పింది.



# ఎన్టీఆర్ -నీల్ ప్రాజెక్ట్ మూవీ





## మే 19న అర్ధరాత్రి గ్లింప్స్ విడుదల

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఎన్టీఆర్-నీల్' ప్రాజెక్ట్ నుంచి అదిరిపోయే అప్డేట్ రాబోతోంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా కెజిఎఫ్, 'సలార్' సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన మాస్ యూనివర్స్‌ను సృష్టించిన ప్రశాంత్ నీల్, ఇప్పుడు తారక్‌ను ఎలా చూపించబోతున్నాడోననే ఆసక్తి అభిమానుల్లో రోజురోజుకీ పెరుగుతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్‌ను తారక్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో మే 20న అభిమానులకు భారీ ట్రీట్ ఖాయమని అందరూ భావించారు. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, అభిమానుల ఉత్కంఠను మరింత పెంచేలా మేకర్స్ ఒక రోజు ముందుగానే గ్లింప్స్‌ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన చిన్న చిన్న లీక్స్, సెట్స్ ఫోటోలు అభిమానుల్లో భారీ హైప్ తీసుకొ చ్చాయి. ఇప్పుడు ఫస్ట్ గ్లింప్స్‌తో ప్రశాంత్ నీల్ సృష్టించిన కొత్త ప్రపంచం ఎలా ఉండబోతుందో చూడాలని సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# విడాకుల జాబితాలో మరో నటి

భర్తను అన్ ఫాలో చేసిన మౌనీరాయ్

నటి మౌనీరాయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక వార్త కొన్ని రోజులుగా నెట్టింట వైరల్ అవుతోంది. భర్త సూరజ్ నంబియార్‌తో ఆమె విడిపోతున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలకు బలం చేకూర్చేలా ఇన్‌స్టాగ్రామ్‌లో వీరిద్దరూ ఒకరికొకరు అన్‌ఫాలో చేసుకున్నారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీ రాయ్ తనకు సంబంధించిన విషయాలను పంచుకుంటూ టూర్స్ ఫొటోలను షేర్ చేస్తుంటారు. కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. అలాగే రూమర్స్‌ను ఇద్దరూ ఖండించకపోవడంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. 2022 జనవరిలో తన ప్రియుడు సూరజ్ నంబియార్‌ను మౌనీరాయ్ గోవాలో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. మౌనీరాయ్ 'విశ్వంభర'లో ఓ స్పెషల్ సాంగ్ చేసినట్లు సమాచారం. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు మౌనీరాయ్‌తో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు తెలుస్తోంది.




# ప్రేమ, ఆశల కలబోతగా 'రమణి కళ్యాణం' టీజర్!




సహజనటి జయసుధ ముఖ్య అతిథిగా హాజరైన 'రమణి కళ్యాణం' చిత్ర టీజర్ లాంచ్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. సూర్య వశిష్ట, దీప్షిక ప్రధాన పాత్రల్లో విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ ఎమోషనల్ డ్రామాను కైట్స్ క్రియేటివ్స్ బ్యానర్ పై విజయ్ ఆదిరెడ్డి, మనోజ్ చింతిరెడ్డి, శ్రీనాథ్ పసుపులేటి, సంజయ్ వెంపరాల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేసిన జయసుధ మాట్లాడుతూ, ఈ చిత్రాన్ని తాను స్వయంగా చూశానని, ఇది ఒక స్వచ్ఛమైన ఫీల్ గుడ్ మూవీ అని ప్రశంసించారు. ఈ మధ్యకాలంలో చిన్న సినిమాల్లో కూడా అద్భుతమైన కథాబలాలు కనిపిస్తున్నాయని, రమణి కళ్యాణం కూడా ఆ కోవకు చెందినదేనని ఆమె పేర్కొన్నారు.ఆకర్షణగా నిలుస్తాయని, మే 22న విడుదల కానున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు థియేటర్లలో చూసి ఆదరించాలని కోరారు.

# శ్రీనివాస మంగాపురం సెకండ్ సింగిల్ ప్రోమో




మంగళవారం సినిమా హిట్ తరువాత అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తోన్న చిత్రాల్లో శ్రీనివాస మం గాపురం ఒకటి. ఘట్టమనేని వారసుడు జయకృష్ణ హీరోగా పరిచ యమవుతోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాను వైజయంతీ మూవీస్ బ్యానర్ పై అశ్వినీదత్ సమర్పించడం మరింత బజ్ ని క్రియేట్ చేసింది. తాజాగా శ్రీనివాస మంగాపురం నుంచి సెకండ్ సింగిల్ ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. మంగా మంగా అంటూ సాగే ఈ సాంగ్ ఆద్యంతం ఆకట్టుకొంటుంది. తిరుపతిలో జరిగే ప్రేమకథగా శ్రీనివాస మంగాపురం తెరకెక్కుతోంది. కొత్తగా తిరుపతి కొచ్చిన కుర్రోళ్ళని బతకనివ్వరా..? అన్నదమ్ములు లేరా మీకు? అంటూ హీరో.. హీరోయిన్ అందాన్ని చూసి మైమరచిపోయి.. ఆమెపై ఉన్న ప్రేమ భావాలను తెలిపుతున్నట్లు లిరిక్స్ వింటుంటే అర్థమవుతోంది.

జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ సాంగ్ కి కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించాడు. ఇక రేవంత్ తన వాయిస్ తో ఈ సాంగ్ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లాడు. జయకృష్ణ క్యూట్ స్టెప్స్, మాస్ లుక్, రషా అందం, విజువల్స్ అదిరిపోయాయి. మే 13 న ఫుల్ సాంగ్ ను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com